
# కూటమి కుతంత్రాలను అడ్డుకోవాలి :వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల




చంద్రశేఖరపురం : (ప్రజలకి చేరువ)
రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదలకు వైద్యం,విద్య అందకుండా చేయాలన్న సీఎం చంద్రబాబు కుతంత్రాలను అడ్డుకోవాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా చంద్రశేఖరపురం మండలం, పెదరాజుపాలెం గ్రామంలో సర్పంచ్ పందిళ్ళ నాగమణి ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రం సహకారంతో ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల స్థాపనకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజలకు విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని చెప్పారు.సంపద సృష్టిస్తానంటూ అన్ని ప్రైవేటీకరించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ.25 లక్షల విలువైన చికిత్సను కార్పొరేట్ ఆస్పత్రుల ద్వారా అందేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారాని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ తో పాటు అనేక సంక్షేమ పథకాలను అటకెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.ఇసుక, మద్యం ఇలా అన్ని మార్గాల ద్వారా దోపిడీయే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కోటి సంతకాల ప్రజా ఉద్యమం ద్వారా చంద్రబాబు చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.అనంతరం కోటి సంతకాల సేకరణ నర్వహించారు.. పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, మితికాల గురవయ్య, బత్తుల దేవరాజు,ధనెంకుల నాగేశ్వరరావు, ధనెంకుల వెంకటరాజు, జొన్నకోతల శివ,దరిశి నాగరాజు , ధనేంకుల శ్రీనివాసులు, మొరం మురార్జీ, కుర్రా చిరంజీవి, మేడిబోయిన అటేలయ్య, ధనేంకుల నాగార్జున, ధనెంకుల వెంకటస్వామి, ధనేంకుల వెంకటేశ్వర్లు, దరిశి వెంకటేశ్వర్లు, సాగిరాజు నారాయణ, సాగిరాజు వెంకటేశ్వర్లు, అట్లూరి వెంకటస్వామి, యెహెూషువ, పిన్నిక మాధవ, రాగసాని పుల్లయ్య తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు...

# ప్రభుత్వానికే ప్రజలే బుద్ధి చెబుతారు : వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల




కనిగిరి : ప్రజలకు చేరువ
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.నిర్మాణ దశలో ఉన్న 10 మెడికల్ కళాశాలలకు నిధులు లేమి సాకుగా చూపుతూ సీఎం చంద్రబాబు నాయుడు వాటిని తమ బినామీలకు అప్పగించే ప్రయత్నాలను ప్రజల ద్వారా తిప్పికొడదామని పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం కనిగిరిమున్సిపాలిటీ 1వ వార్డు లో ముందుగా వైయస్సార్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆ తదనంతరం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి దద్దాల నారాయణ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచితంగా, నాణ్యతగా పేద ప్రజలకు వైద్యం అందించాలని,పేదలు వైద్య విద్య అభ్యసించేలా రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేయించారని గుర్తు చేశారు.రూ.8,450 కోట్లతో నిర్మాణాలు ప్రారంభించి విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం,నంద్యాల, పాడేరు, పులివెందుల తదితర 7 కాలేజీలను నిర్మించి,ప్రారంభించి ప్రతి కాలేజీలో 150 సీట్లతో తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం కేవలం రూ.5 వేల కోట్లు వెచ్చించలేక 10 కాలేజీలను పీపీపీ పద్ధతికి అప్పగించాలనుకోవడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులుషేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, పులి శాంతి, రామనబోయిన శ్రీనివాసులు, రాజపూడి మాణిక్యరావు, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,షేక్ పోలిచర్ల రహీం భాష, అయి మల్ల నాగమణి,యర్రబల్లిదేవరాజు ,ద్రోణాదుల చెంచులు, చింతకుంట్ల కిషోర్ బాబు, బచ్చు వెంగళరావు గుప్తా, రాచర్ల నరేష్, దర్శి ఫణి కుమార్, షేక్ ఖాదర్ జిలాని, శ్రీకాంత్, ఇండ్ల భాను, రాచూటి సుస్మిత, షేక్ షకీల, మద్దిశెట్టి భారతి, షేక్ షాహిద్, చిన్న కొండలు, యెహెూషువ, మల్లేపల్లి గురవయ్య, షేక్ ఖాజా, సిరివెల్ల హరి మరియు వార్డులోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పొరేట్ ల ఖజానా నింపడానికే పిపిపి విధానం

– బీసీ కులాల జేఏసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



కందుకూరు : ప్రజలకి చేరువ
ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న పది మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పిపిపి విదానంలో పూర్తిచేయాలనుకోవడం పేదల జేబులు ఖాళీ చేసి కార్పోరేట్ల ఖజానా నింపడానికే అని 139బిసి కులాల జెఎసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మండిపడ్డారు.కార్పోరేట్ హాస్పిటల్స్ లో వైద్యాన్ని, వైద్య విద్యను బరించలేక పేద మద్య తరగతి ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్స్, కళాశాల వైపు చూస్తుంటే ప్రభుత్వం వీటిలో ప్రవేట్ వ్యక్తులకు భాగస్వామ్యం కల్పించి వారికి వీటిని దూరం చేయడం అన్యాయం.మెడికల్ కాలేజీలు ప్రవేట్ పరమైతే అయ్యే ఖర్చులు పేద మద్య తరగతి ప్రజలు భరించలేక వారి జీవితాలు కుదేలవుతాయి.కార్పోరేట్ లకు బాగస్వామ్యం కల్పించి పేద మద్య తరగతి ప్రజల జీవితాలను ఆర్దికం చితకగొట్టి వారిని ఆర్దికంగా ఎదగనీయకుండా చేయడానికే చంద్రబాబు కుట్ర పన్ని పక్కాగా ఈ పిపిపి విదానాన్ని అమలు చేస్తున్నారు. మరో పది మంది తన అనుకూల వ్యక్తులను కార్పోరేట్ లు గా తయారుచేయడమే పది మెడికల్ కాలేజీలను ప్రవేటు పరం చేయడంలో పరమార్ధం.ఇండోసోల్ అనే ప్రవెట్ కంపెనీకీ యాబై వేల కోట్ల రూపాయలు సబ్సిడి ఇస్తున్న ఈ కూటమి ప్రభుత్వం పేదల కోసం ఈ మెడికల్ కాలేజీలు నిర్మించడానికి ఆరు వెల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేదా?కూటమి ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేకుంటే పేద మద్యతరగతి ప్రజలందరం ఏకమై వచ్చే ఎన్నికలలో కూటమి ప్రభుత్వాన్ని కూలదోస్తాం అని హెచ్చరించారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీ



పామూరు :( ప్రజలకి చేరువ)
పట్టణంలో పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ప్రధాన వీధుల్లో పోలీస్ అమరవీరుల దినోత్సవం సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆధ్వర్యంలో సర్కిల్ పోలీస్ పరిధిలో పామూరు పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళు లర్పిస్తు పామూరు పట్టణంలో భారీగా ప్రధాన వీధుల్లో పోలీస్ అమరవీరుల ర్యాలీ నిర్వహించారు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు శాంతి భద్రత పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని ప్రజలు పోలీసులు సోదర భావంతో ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు మరియు సర్కిల్ కార్యాలయం పరిధిలో చంద్రశేఖరపురం సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర నాయక్ వెలిగండ్ల సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ పావని ఏ ఎస్ ఐ షేక్ జిలాని భాష పోలీస్ సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కత్తిమీద సాము లాంటి బాధ్యత గల ఉద్యోగం పోలీస్ : సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావ

– ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం



కనిగిరి : ప్రజలకు చేరువ
కత్తిమీద సాము లాంటి బాధ్యత గల ఉద్యోగం పోలీస్ ఉద్యోగమని కనిగిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజా వలి అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని కనిగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చే శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా ప్రమాద భరిత మైనది పోలీస్ ఉద్యోగం అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎంతోమంది పోలీసులు అంకితభావంతో ప్రాణాలను అరిచేతులో పెట్టి పనిచేయుచు అమరులు కావడం జరిగిందన్నారు. అన్నీ కార్యాలయ ఉద్యోగులకు సెలవులు వున్నాయి. కానీ పగలు రాత్రి అనే తే డా లేకుండా అహర్నిశలు శ్రమను బలంగా పెట్టి వృత్తి ధర్మమే పరామవధిగా నిర్వహించే పోలీసులకు మాత్రం సెలవలు లేవన్నారు. నిరంతరం వత్తిడిలకు గురవుచు పనిచేయుచున్న ఉద్యోగం పోలీస్ అన్నారు. ప్రజాసంరక్షణార్థమై రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేయుచు దొంగల బారి నుండి ప్రజలను కాపాడుచున్న పోలీసుల పాత్ర ఎంతో కీలకమైనది అని సిఐ ఖాజావాలి అన్నారు. డియస్పి సాయి ఈశ్వర్ యస్వంత్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమరులైన పోలీసుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ కనిగిరి పట్టణ పురవీదుల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో హనుమాంతునిపాడు పెదచెర్లోపల్లి సబ్ ఇన్స్పెక్టర్స్ మాధవరావు కోటయ్య అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి తదితర పోలీస్ సిబ్బంది వున్నారు.

# రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి :గుడ్ హెల్ప్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్



కనిగిరి : ప్రజలకు చేరువ
మహిళలు రొమ్ము క్యాన్సర్(బ్రెస్ట్ క్యాన్సర్)పై అవగాహన కలిగి ఉండాలని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు.మంగళవారం కనిగిరి పట్టణం దేవాంగ నగర్ నందు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 35 ఏళ్లు నిండిన మహిళలు రొమ్ము క్యాన్సర్ పరీక్షలను చేయించుకోవాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్‌ను గుర్తించడంతో ద్వారా ఆ వ్యాధిని నివారించుకునే అ వకాశం ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ కొందరికే వస్తుందనే అపోహ ఉందని, ఎవరికైనా ఆవ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేసే రొమ్ము క్యాన్సర్ టెస్టులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే ఆ కుటుంబంలోని మహిళలు ఖచ్చితంగా టెస్టులు చేయించుకోవాలన్నారు. రొమ్ముక్యాన్సర్‌కు ఐదు రకాల చికిత్సలు ఉన్నాయని, సరైన క్రమంలో టెస్టులు, మందులు వాడితే క్యాన్సర్ తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ నివారణకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

